కొనసాగుతున్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు

మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడానికి బస్తీలు, కాలనీల్లో అంతర్గత రోడ్లను నిర్మిస్తున్నామని కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ అన్నారు. మంగళవారం తెల్లవారుజామున నానల్‌నగర్ డివిజన్ హకీంపేటలో నూతనంగా నిర్మిస్తున్న వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ సహకారంతో డివిజన్‌లో కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. - మెహిదీపట్నం, అక్టోబర్ 3

ప్రభుత్వ పథకాలతో కోట్లాది మందికి లబ్ధి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కోట్లాది మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయానికి డబుల్‌బెడ్ రూం లబ్ధిదారులు వచ్చి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం కేసీఆర్ వల్ల తమకు ఇండ్లు రావడం జన్మలో మరవలేమన్నారు. ఇదే విధంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరద్దీన్, బస్తీ నాయకులు పాల్గొన్నారు. - మెహిదీపట్నం, అక్టోబర్ 3

సదరం క్యాంపు ప్రారంభం

డీసీహెచ్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీతతో కలిసి క్యాంపును ప్రారంభించి వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్

మెహిదీపట్నం, అక్టోబర్ 3 : గోల్కొండ ఏరియా దవాఖానలో ఏర్పాటు చేసిన సదరం క్యాంపును మంగళవారం కలెక్టర్ అనుదీప్, డీసీహెచ్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీతతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ రాములు, గోల్కొండ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజరుల్లా, ఆర్ఎంఓ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఏరియా దవాఖానలోల అన్ని వసతులు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నాం

సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నందకిశోర్ వ్యాస్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమం కొనసాగుతోందన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను పటిష్ట పర్చేందుకు శక్తి వంచన లేకుండా పాటు పడుతున్నామన్నారు. నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్‌కి అండగా నిలుస్తున్నారని, వారి సహకారంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ వహీద్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. - అబిడ్స్, అక్టోబర్ 3

అధికారులు వెంటనే స్పందించాలి

గోషామహల్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో కలుషిత నీటి సరఫరా జరుగుతున్నందున చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ వాటర్ వర్క్స్ అధికారులను కోరారు. మంగళవారం వాటర్ వర్క్స్ 4వ డివిజన్ జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి సమస్యనను వివరించారు. మూల్తానీపురలో నూతన లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారని, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు. - అబిడ్స్, అక్టోబర్ 3

రెండో విడుత దళితబంధు పథకాన్ని అర్హులకు అందించాలని నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు సంజయ్ మంగళవారం హైదరాబాద్ ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్‌ను కోరారు. కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, నరేందర్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం, అక్టోబర్ 3

సన్మానం..

నగరంలో గుర్తింపు ఉన్న ఇంటిమేట్ ఫ్రెండ్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గుర్రం రామకృష్ణను సోమవారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిథేష్ జాగిర్ధార్ జైన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. - సుల్తాన్‌బజార్, అక్టోబర్ 3

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 3 : ఉద్యోగులకు పే రివిజన్ కమిషన్(పీఆర్సీ) కమిటీని ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మోహన్ నారాయణ, ప్రధాన కార్యదర్శి నర్సరాజు ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర భృతి(ఐఆర్)ప్రకటనపై పునరాలోచించాలన్నారు. 5 శాతం కాకుండా 25 శాతం ఐఆర్‌ను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెన్షనర్లు దశాబ్దాల తరబడి సర్వీసులో సమస్యలతో బాధపడుతున్నారని, నగదురహిత ఈహెచ్ఎస్‌ను ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు జే రవీందర్, డి.శివరాజ్, ఎ.చంద్రమౌళి, కె.కృష్ణారెడ్డి, బి.అప్పారావు, కృష్ణమూర్తి, రాధాకృష్ణ, అనంతరాములు, పుల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా..

మెహిదీపట్నం, అక్టోబర్ 3 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ నారాయణమ్మ కాలేజ్ ఫీడర్ లక్ష్మీనగర్, ఫాల్కన్ కాలనీ, షేక్‌పేట్ కల్లు కంపౌండ్, నారాయణమ్మ కాలేజ్, డిస్పర్ వ్యాలీ, రాధనగర్, 11 కేవీ దర్గా కేబుల్ ఫీడర్ గుల్షన్ కాలనీ, షేక్‌పేట్ నాలా, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, లక్ష్మణ్ నగర్, దర్గా, వినాయక నగర్, 11 కేవీ దర్గా ఓవర్‌హెడ్ ఫీడర్ ఓయూ కాలనీ, షేక్‌పేట్, వినోభానగర్, వినాయక నగర్, దత్తాత్రేయనగర్, ద్వారకా నగర్, డ్రీమ్ వ్యాలీ, మారుతీనగర్, 11 కేవీ బృందావన్ కాలనీ ఫీడర్ కో హెసర్ కాలనీ, మినీ బృందావన్ కాలనీ, విరాట్‌నగర్, హకీంపేట్, హకీంషా, 11 కేవీ ఓయూ కాలనీ ఫీడర్ ఓయూ కాలనీ, హుస్సేన్‌షా వలి దర్గా ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీఓ ప్రకటనలో తెలిపారు.

హ్యాట్రిక్ సాధించడం ఖాయం

సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న భారత రాష్ట్ర సమితి రాబోయే ఎన్నికలలో ఘన విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తుందని తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి మోతె శోభన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం ఆలయంలో గిరి ప్రదర్శన చేయడంతో పాటు తిరుమల తిరుపతి దే వస్థానంలో పూజలు చేశారు. తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ ప్రధాన కార్యదర్శి అడాల శివ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాడిన శోభన్‌రెడ్డి న్నత పదవులు పొందాలని ఆకాక్షించా కార్యక్రమంలో పవన్‌కుమార్ పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్, అక్టోబర్ 3

షోరూంలో ఆభరణాలు చోరీ

● నిందితుడు అరెస్ట్

కార్వాన్, అక్టోబర్ 3 : మెహిదీపట్నంలోని చెన్నై సిల్క్స్ షోరూంలోకి చొరబడి మూడు కిలోల వెండిని దొంగిలించిన నిందితుడిని గుడిమల్కాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ షేక్ ముజీబుర్ రహమాన్ వివరాల ప్రకారం... ఛత్తీస్‌గడ్ ప్రాంతానికి చెందిన లోకేష్‌రావు అలియాస్ గోలు వంట మనిషి. కాగా.. ఆగస్టు 10న మెహిదీపట్నంలోని చెన్నై సిల్క్స్ షోరూంలోకి గోడకు రంధ్రం చేసి.. చోరీకి పాల్పడ్డాడు. అలాగే.. అందులోని కుమరన్ తంగమలిగై జ్యూవెల్లరీ మాల్‌లోకి ప్రవేశించి మూడు కిలోల ఎనభై గ్రాముల వెండి ఆభరణాలు, ఖరీదైన పట్టు చీరలను దొంగిలించి పారిపోయాడు. షోరూం వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడిమల్కాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు లోకేష్ రావు నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు అరెస్ట్ చేసి అతని నుంచి మూడు లక్షల పదహారు వేల రూపాయల విలువ చేసి వెండి ఆభరణాలు, పట్టు వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.

6న ఆత్మీయ సమ్మేళనం

అబిడ్స్, అక్టోబర్ 3 : గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 న నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో వేలాది మందితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు, నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు గాను ప్రచారాన్ని చేస్తున్నామని, బస్తీల వారీగా ఇంటింటా వివరిస్తున్నామన్నారు. సమ్మేళనంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అధికార, అనధికార ప్రముఖులు పాల్గొంటున్నట్లు వివరించారు.

PUBLIC NOTICE

The Public in general is hereby informed that our client Shree Srigiri Balaji, S/o. Sirgiri Yellusha and others have purchased the schedule property under Regd. Sale Deed vide Doc. No. 787 of 2018, Dt. 27-2-2018, at SRO Doodbowli, Hyderabad, more particularly mentioned in scheduled of property, from Rehman Khan & Osman Khan. Originally Boosthan Khan was owner and possessor of above said property and he executed Regd. Gift Deed vide Doc. No. 724 of 1321 Fasli Dt. 17th Tir 1321 Fasli in favor of his own and real Sons namely 1. Shah Mohd. Khan, 2. Dost Mohd.Khan and 3. Rahim Khan in respect of above mentioned property.

The public hereby caution not to enter any type of transaction in respect of scheduled property. Any person/s enter an agreement of sale or sale, they will be purchased on their own risk and our said client is entitle to take legal action in the court of law and they shall be hold responsible with cost and consequences thereof.

SCHEDULE OF PROPERTY

All that old H.No. 937/2, New H.No. 14-9-580/1, 14-9-580/1/A, situated at Chudi Bazar, Hyderabad-12 , T.S. No. 94, Block No. E, Ward No. 14, Nampally Village and Mandal, Admeasuring 803 Sq.Yards. Bounded by East: Sub Road belongs to Khemdas Mutt, West: Portion of Old H.No. 937/2 and Jagannath Mutt, South: Road leading to Begum Bazar, North: Khemdas Mutt.

Sd/- **M/S VORA LAW FIRM**
RAVI KUMAR VORA
GAURAV VORA
15-8-308-309, Feel Khana,
Hyderabad-12, T.S.,
Cell No. 9849307451,
Land line No. 040 24743506.